నమస్తే తెలంగాణ 9



బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ..


కళాకారుల సందడి


నాంపల్లి రోడ్‌షోలో మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్. ఆనంద్‌గౌడ్


అడ్డగుట్టలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు

# గోదావరితో మూసీ ప్రక్షాళన

## కోహ్లీలా సెంచరీ కొట్టాలంటే.. బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి

### నాంపల్లి, సికింద్రాబాద్, గోషామహల్ నియోజకవర్గాల్లో మంత్రి కేటీఆర్ రోడ్‌షో

**గోదావరి నీటితో మూసీనదిని ప్రక్షాళన చేపట్టి..** జీవనదిగా మార్చి, పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో భోలక్‌పూర్‌లో నీరు కలుషితమై అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం స్వచ్ఛమైన నీటిని సమృద్ధిగా అందిస్తున్నదని చెప్పారు. శనివారం నాంపల్లి, గోషామహల్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు నందకిశోర్‌వ్యాస్, సీహెచ్ ఆనంద్‌గౌడ్, పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ప్రసంగించారు. సీఎం కేసీఆర్ పాలనలో నగరం శాంతియుతంగా ఉన్నదని, ఎక్కడి నుంచి వచ్చినా.. తెలంగాణ బిడ్డలుగానే చూసుకుంటున్నామని తెలిపారు. కోహ్లీ సెంచరీ కొట్టినట్లు బీఆర్ఎస్ సెంచరీ కొట్టాలంటే.. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.


అడ్డగుట్ట రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్




గోషామహల్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్




నాంపల్లిలో..